క్లుప్తంగా

హరీశ్‌రావును కలిసిన దిండిగాల


హరీశ్‌రావుతో రాజేందర్

ఇల్లెందు: జిల్లా పర్యటనకు విచ్చేసిన మాజీ మంత్రి టి.హరీశ్‌రావును ఖమ్మంలో మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగాల రాజేందర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో బీఆర్ఎస్ పరిస్థితిని ఆయనకు వివరంగా వివరించారు. ఈ సందర్భంగా రానున్న కాలంలో పార్టీని బలోపేతం చేయాలని, కార్యకర్తలకు అండగా నిలవాలని కోరారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌లోని సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు, కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో సాయంత్రం 3.30 నుండి 6 వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఏరియా జీఎం ఎం.శాలేంరాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మాత రీసెర్చ్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదం హైద్రాబాద్ వారి సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ విశ్వనాథ మహర్షి వైద్యపరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులు అందజేస్తారన్నారు.

రేపు భగవద్గీత కంఠస్థం పోటీలు

కొత్తగూడెంఅర్బన్: గీతాజయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత–5వ అధ్యాయంలో కంఠస్థం పోటీలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు పరిషత్ కొత్తగూడెం నగరశాఖ కార్యదర్శి యాకయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు కొత్తగూడెంలోని వివేకనంద విద్యాలయంలో జరుగుతాయని, పోటీలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

ప్రచారపత్రాలు ఆవిష్కరణ


ప్రచారపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

పాల్వంచరూరల్: సేవాలాల్ సేన ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం నుంచి వచ్చే నెల 8 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ప్రజారగ్ జోశ్ యాత్రను విజయవంతం చేయాలని సేవాలాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు బాతవత్ శ్రీనునాయక్, మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌నాయక్‌లు కోరారు. ఈ మేరకు మండల పరిధి తోగ్గూడెం గ్రామంలో శుక్రవారం యాత్ర ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జర్పుల బాలకృష్ణ, బాదావత్ రాజా, భూక్యా నాగేశ్వరరావు, విష్ణు, బొడ కల్యాణ్, కేళోతు రాజ్‌కుమార్, బి.కళ్యాణి, జర్పులదేవి పాల్గొన్నారు.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత మాక్‌టెస్ట్‌లు

కొత్తగూడెంఅర్బన్: గ్రూప్–2 పరీక్షలకు హాజరుకానున్న మైనారిటీ అభ్యర్థులకు రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ హైద్రాబాద్ వారు ఉచితంగా ఆఫ్‌లైన్ మాక్‌టెస్ట్‌లు నిర్వహిస్తున్నారని, అర్హులు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.యాకూబ్‌పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాక్ టెస్ట్‌లు డిసెంబర్ 2, 3, 9, 10 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29 లోపు రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ హైద్రాబాద్‌తో పాటు, జిల్లాలలోని మైనారిటీ సంక్షేమ కార్యాలయాల్లో బయోడేటా, హాల్ టిక్కెట్ జిరాక్స్‌లు జతపరచి సమర్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని ముస్లిం, క్రిష్టియన్, సిక్కు, జైన్, బౌద్ధ, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సింహగర్జనను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న జెట్టి మోహన్

కొత్తగూడెంటౌన్: డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల మహానాడు వర్గీకరణ నియోజకవర్గ జేఏసీ కో ఆర్డినేటర్ కన్వీనర్ జెట్టి మోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామవరం నెహ్రూబస్తీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సభకు అధిక సంఖ్యలో పాల్గొని ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా కలిసి పనిచేద్దామన్నారు. శ్రీకాంత్, కేదం రాములు, పీఎస్ మూర్తి, ఎల్‌బీసీ ఈశ్వరయ్య, రామారావు, గడ్డం కృష్ణయ్య, రామకృష్ణ, దారా రంగ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సులువుగా అవగతమయ్యేలా..

మూడు పాఠశాలలకు సైన్స్‌ల్యాబ్‌లు మంజూరు

- ఒక్కో ల్యాబ్‌కు రూ.13.50 లక్షలు మంజూరు
- ఇప్పటికే మొదలైన నిర్మాణ పనులు
- అందుబాటులోకొస్తే విద్యార్థులకు ప్రయోజనం


కూలీలైన్ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి కేటాయించిన స్థలం

కొత్తగూడెంరూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సైన్సులో రాణించేందుకు సైన్సుల్యాబ్‌లు నిర్మాణం చేసే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలో సరిపడా తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతుండగా సైన్సు పరికరాలు మూలనపడేశారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, సైన్సు సబెక్టులో రాణించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధుల్తో కొత్తగా భవనాలు నిర్మాణం చేపట్టనున్నారు. రెండు మండలాల్లోని మూడు ప్రభుత్వ పాఠశాలలో ల్యాబ్‌లు మంజూరయ్యాయి. ఒక్కో దానికి పీఎంశ్రీ పథకం కింద రూ.13.50 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. నిధులతో గదుల నిర్మాణానికి అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఇవీ ప్రయోజనాలు..

విద్యార్థులకు సైన్స్ ఎంతగా బోధించినా ప్రయోగాల ద్వారా వివరిస్తే సులువుగా అర్థమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా రసాయనిక చర్యల రకాలు, వాయువుల వ్యాపన రేటు, న్యూటన్ మూడో గమన నియామలు, జీవ అవయవ వ్యవస్థ తదితర అంశాలు విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చెబితే మేలు జరుగుతుందని ఉపాధ్యాయుల భావన. తరగతుల్లో కంటే ల్యాబ్‌ల్లోనే పాఠాలు తొందరగా అర్థమవుతాయని, దీంతో మరింత ఉత్సాహంగా నేర్చుకుంటామని విద్యార్థులు చెబుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తగూడెంలోని కూలీలైన్ ఉన్నత పాఠశాల, నేతాజీ ప్రభుత్వ పాఠశాలలో సైన్సు ల్యాబ్‌లు నిర్మాణం చేయనున్నారు. ల్యాబ్ భవనంలో సైన్సుకు సంబంధించిన పరికరాలు, ప్రయోగశాల ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు 8వ తరగతి నుంచి 10 తరగతి వరకు చదువుకునే విద్యార్థులు సైన్సులో ప్రయోగాత్మకంగా నేర్చుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కూలీ లైన్ ప్రభుత్వ పాఠశాలలోని హెచ్‌ఎం లాల్‌సింగ్ చొరవ తీసుకుని పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి అధికారుల సహకారంతో కాంట్రాక్టర్ ద్వారా పనులు చేయిస్తున్నారు. ఈ పాఠశాలలో స్థలం లేకపోయిన, పాత భవనం కూల్చి సైన్స్ ల్యాబ్‌నిర్మాణానికి అధికారులు, హెచ్‌ఎం కృషి చేశారు.


ప్రత్యేక గది లేక పక్కన పెట్టిన పరికరాలు

విద్యార్థులకు ఉపయోగం



సైన్సు ల్యాబ్ కోసం ప్రత్యేకంగా భవనం నిర్మానం చేయటానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించటం సంతోషంగా ఉంది. ల్యాబ్ నిర్మాణానికి పనులు మొదలయ్యాయి. ఇది పూర్తయితే పాఠశాలలోని 8 నుంచి 10 విద్యార్థులకు సైన్సులో ప్రయోగాత్మకంగా నేర్చుకొని, ఆ సబ్జెక్టులో రాణించే అవకాశలు ఎక్కువగా ఉన్నాయి.
– లాల్ సింగ్, హెచ్‌ఎం , కూలీ లైన్ పాఠశాల

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు


మాట్లాడుతున్న డీఎస్పీ రెహమాన్

కొత్తగూడెంఅర్బన్: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ హెచ్చరించారు. ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు శుక్రవారం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీలైన్‌లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా 250 ఇళ్లలో సోదాలు నిర్వహించి, సరిగ్గా పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 16 వాహనాలను సీజ్ చేశారు. అదే విధంగా 11 వాహనాలకు జరిమానా విధించారు. ఇద్దరు బెల్ట్ షాపు నిర్వాహకుల నుంచి రూ.14,000 విలువైన మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. అనంతరం కూలీలైన్ కాలనీవాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. చట్ట వ్యతిరేక, సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. వారి ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వారి దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వంది మందికి పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు పరిష్కరించాలి


పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ సతీష్‌కుమార్

పాల్వంచరూరల్: పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, నక్సల్స్ కదలికలపై అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. మండలపరిధి కిన్నెరసానిలోని రూరల్ పోలీసుస్టేషన్‌ను శుక్రవారం ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పోలీసు సిబ్బంది పనితీరు, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ వినయ్‌కుమార్, ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాప్రదర్శన


ఇల్లెందు: కళాజాతాను ప్రారంభిస్తున్న చైర్మన్ డీవీ


సుజాతనగర్‌లో..

ఇల్లెందు: ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సాంస్కృతిక సారిధి ఆధ్వర్యంలో కళాజాతాను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కళాజాతలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని ప్రజల ముంగిటకు చేరాలన్నారు.

సుజాతనగర్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలిపే ప్రజాపాలన ప్రచారరథాన్ని తహసీల్దార్ జి.శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం ఆధ్వర్యంలో కళాప్రదర్శన రూపంలో వివరిస్తారన్నారు. ఎంపీడీఓ భారతి, ఎంపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ద్విభాషా పుస్తకాలపై అభిప్రాయ సేకరణ


పరీక్ష నిర్వహిస్తున్న ముత్తయ్య

జూలూరుపాడు: ద్విభాషా పాఠ్యపుస్తక బోధన పద్ధతి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉందా లేదా అని, భవిష్యత్‌లో కొనసాగించాలా అనే విషయంపై అభిప్రాయాన్ని సేకరిస్తున్నామని ఖమ్మం డైట్ కళాశాల లెక్చరర్ జీవీ.ముత్తయ్య అన్నారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ద్విభాషా పాఠ్యపుస్తక బోధన పద్ధతిపై అభిప్రాయ సేకరణ కోసం జూలూరుపాడు ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ద్విభాషా పాఠ్యపుస్తకాల్లో ఉన్నవి విద్యార్థులకు అర్థం అవుతున్నాయో లేదో వారి సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయుల బోధనా తీరు పరిశీలించి, అభిప్రాయాలు సేకరించేందుకు పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నేతాజీ, ఉపాధ్యాయులు జి.సీతారాములు, మహేష్, ఉపేందర్, విజయలక్ష్మీ, పద్మ, ఐఈఆర్‌టీ శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర


దర్గాలో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

ఇల్లెందురూరల్: ప్రపంచ వారసత్వ రోత్సవాల్లో భాగంగా మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శుక్రవారం హజరత్ నాగుల్‌మీర్గా దర్గాను సందర్శించారు. దర్గాలో ఉన్న పెంపుడు జంతువులు, రకరకాల పూలచెట్లను, ఫలాలను అందించే చెట్లను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దర్గా ప్రత్యేకతలను నిర్వాహకులు విద్యార్థులకు వివరించారు. ఉర్సు ఉత్సవాలతోపాటు శ్రీరామనవమి, శ్రీరాముని మహా పట్టాభిషేకం, వినాయకచవితి వంటి ఉత్సవాలను కూడా దర్గా ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అనంతరం దర్గా ప్రాంగణంలో శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువ టూరిజం కన్వీనర్ జి.శేఖర్, ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ టి.రాజు, అధ్యాపకులు టి.వెంకటేశ్వర్లు, డాక్టర్ నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు రైతుసదస్సు

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ప్రకృతి వ్యవసాయం అనే అంశంపై రైతుసదస్సును కేంద్రంలో నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వి.లక్ష్మీనారాయణమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని అవగాహన పెంచుకోవాలని కోరారు.

రామలింగేశ్వరాలయంలో దీపోత్సవం


దీపాలు వెలిగిస్తున్న మహిళలు

పాల్వంచ: పట్టణంలోని నవభారత్ ఎన్ఎండీసీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం కోటి దీపోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానార్చకులు ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

చెరువులను పరిరక్షించాలి

జూలూరుపాడు: మండలంలోని చెరువులు, కుంటలను పరిరక్షించాలని మాల మహానాడు మండలాధ్యక్షుడు బడుగు వీరస్వామి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. చెరువులు, కుంటలు ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత శాఖ అధికారులు తమకు ఏ సంబంధంలేనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి సరిహద్దులు నిర్ధారించి, కాపాడాలన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి


కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని పులిపాటి నర్సింగ్ కళాశాలలో ఇంటర్న్‌షిప్ పేరుతో అక్రమంగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని, పేద విద్యార్థుల నుంచి వసులు చేసిన రూ.24 వేలు తిరిగి ఇవ్వాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం మాట్లాడుతూ... కళాశాలలో ఇంటర్న్‌షిప్ కండోనేషన్ ఫీజు పేరుతో ఒక్కో పేద విద్యార్థి నుంచి 24 వేల రూపాయాలు ఫీజులు వసులు చేస్తున్నారన్నారు. పరీక్ష ఫీజులు ఇంటర్మీడియట్ బోర్డు, పారామెడికల్ బోర్డు నిర్ణయించిన ఫీజులకు అదనంగా వసులు చేస్తున్నారన్నారు. ఫీజుల కోసమే కళాశాలలను నిర్వహిస్తున్నారని, తక్షణమే కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వసూళ్లు చేసిన ఫీజులు విద్యార్థులకు ఇచ్చే వరకు ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్.రామ్‌చరణ్, నాయకులు పి.పవన్, ఎండీ.నాహీద్ పాషా తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

పాల్వంచ: పట్టణంలోని మంచికంటి నగర్‌కు చెందిన కామేశ్వరి కాన్సర్‌తో బాధపడుతుండటంతో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, రాజ్యలక్ష్మీ దంపతులు ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం శుక్రవారం రూ.5వేల ఆర్థికసాయం అందించారు. బచ్చు శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి


మాట్లాడుతున్న యాకూబ్‌షావలి

సింగరేణి(కొత్తగూడెం): కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, సింగరేణిలో పెనాల్టీలు రద్దుచేయాలని ఖాళీగా ఉన్న క్వార్టర్లను కార్మికులకు కేటాయించాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు యాకూబ్‌షావలి అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 24 నుంచి డిసెంబర్ 10 వరకు నిర్వహించే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. నాయకులు మధుసూదన్ రెడ్డి, సహాయ కార్యదర్శి పెద్దబోయిన సతీష్, కోశాధికారి సీవై.పుల్లయ్య, చంద్రశేఖర్, జాన్ రాజశేఖర్, సంజీవరెడ్డి, రఘు, వెంకటబాయి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

ఇల్లెందు: బీజేపీ ప్రవేశపెట్టిన నల్ల చట్టాలను, కార్మికుల హక్కులను హరించే చట్టాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఈనెల 26న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, వామపక్ష నాయకులు దేవరకొండ శంకర్, ఎస్ఏ నబీ, తుపాకుల నాగేశ్వరరావు, మోకాళ్ల రమేష్‌లు కోరారు. శుక్రవారం ఇల్లెందులోని సీపీఐ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకుబ్‌షావలీ, సారంగపాణి, శ్రీనివాస్, మల్లెల వెంకటేశ్వర్లు, తాళ్లూరి కృష్ణ, రావుల ఉపేందర్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ: కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని విజయవతం చేయాలని వామపక్ష, నాయకులు కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఏఐటీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డా రవికుమార్, నాయకులు నిమ్మల రాంబాబు, ప్రజా సంఘాల నాయకులు అడుసుమల్లి సాయిబాబా, పూర్ణచందర్ రావు, నాగేశ్వరరావు, రాహుల్, నాగరాజు, పద్మజ, వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, శ్రీనివాసరావు, వీరమోహన్ రావు, రహమాన్, శేఖర్, విజయ్, అప్పారావు, ఖాజా, లాల్ పాషా ఉన్నారు. అదేవిధంగా కలెక్టరేట్ ముట్టడిని విజయవంత చేయాలని కోరుతూ పాల్వంచలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు, ఐఎఫ్‌టీయూ ఏరియా కార్యదర్శి మంకెన, నాయకులు శ్రీనివాస్, మల్లేష్, నరసింహారావు, వెంకన్న, గురునాథం శ్రీను, రమేష్, గోపి పాల్గొన్నారు.

జూలూరుపాడు: కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరుతూ మండలకేంద్రంలోని యల్లంకి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు సన్నాహక సమావేశం నిర్వహించారు. నాయకులు గుండెపిన్ని వెంకటేశ్వర్లు, బానోత్ ధర్మా, యాసా నరేష్, వల్లోజి రమేష్, గోపాల్‌రావు, గడిదేశి కనకరత్నం, చాంద్‌పాషా, యల్లంకి మధు, గార్లపాటి వెంకటి, వల్లమల సామేలు, నరసింహారావు పాల్గొన్నారు.

టేకులపల్లి: కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికే కలెక్టరేట్ల ముట్టడి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ ఉక్ల నాయక్, నాయకులు గూగులోత్ రామ్ చందర్ నాయక్, మాస్‌లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మాచారి, కడుదుల వీరన్న, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎట్టి నరసింహారావు, గుగులోత్ రామ్‌చంద్ ఉన్నారు.



ఇల్లెందు: సమావేశంలో నాయకులు


పాల్వంచ: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు


జూలూరుపాడు: మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు


టేకులపల్లిలో..

వనసమారాధన పోస్టర్ల ఆవిష్కరణ


మాట్లాడుతున్న సంఘం నాయకులు

ఇల్లెందు: ఇల్లెందులోని లలితాపురం మామిడి తోటలో ఆదివారం నిర్వహించే మున్నూరుకాపు వనసమారాధన కార్యక్రమం విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు దిండిగాల రాజేందర్, పింగళి నరేష్‌కుమార్‌లు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఇల్లెందులో వనసమారాధన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాలెపు ఆనంద్, సుధాకర్, పడగాల చందూ, రామకృష్ణ, ప్రేమ్, అనిల్ పాల్గొన్నారు.

రేపు కమ్మ సంఘం వనసమారాధన..

పాల్వంచ: పాల్వంచ పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ ప్రక్కన ఉన్న కమ్మ సంఘం స్థలంలో ఆదివారం నిర్వహించే కమ్మ సంఘం వనసమారాధనను విజయవంతం చేయాలని కమ్మ సంఘం పాల్వంచ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం వనసమారాధన ఏర్పాట్లను పరిశీలించారు. త్వరలో సంఘం భవనాన్ని నిర్మాణ పనులు చేపడతామన్నారు.